వాది మీపైన తనఖా దస్తావేజును ఆధారపరచి రు 8,188-0-0 లకు దావా దాఖలు చేసినాడు. మీకు నోటీసు నిమిత్తము 28—6—51 తేదీకి వాయిదా అయివున్నది అరోజున ఉదయము 10 గంటలకు కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల ఎక్సుపార్టీగా డిక్రీ యివ్వబడును

డి. ఆర్. యస్ పూర్ణచంద్రరావు,
వాది తరఫు అడ్వొకేటు.

ఎలక్ట్రిక్ హీటర్లు

పంపు సెట్లు

* క్రాంప్టన్
* హాప్‌కిన్‌సన్
* కిర్లాస్కర్-బ్రహ్
* వర్థింగ్‌టన్-సింప్సన్

అన్ని హార్సుపవరులలో
రెడీ స్టాకు నుండి

— ఇవ్వగలము —

వినపాముల
సీతారామయ్య & కంపెనీ
పాత్రుని పేట్ * విజయవాడ

రొమ్ము పడిశం ఎడతెగని దగ్గు మొదలైన జబ్బులకు మీకు కావలసినది పెప్పు

పెప్పు రుచిగానుండు పిల్లలు మక్కువగా రొమ్ము పడిశం, ఉపిరితిత్తుల జబ్బులకు మంచి గుణమిచ్చును పెప్పు చవ్వరించినవారు, దాని లోని క్రిమి సంహారకమగు కొవల సారములు ఉపిరితిత్తులలో దూరి ప్రదేశములను చేరును పెప్పు పిల్లల దగ్గును అవును గొంతును శమన పరచును కళ్లెను అందించును దాహమును తగ్గించి క్రిములను సంహరించును.

PEPS

క్రిమి సంహారకమగు గొంతు రొమ్ము పిల్లల పెప్పు

దాదా అండ్ కంపెనీ,
వైద్యవస్తువులు అమ్మకపు వర్తకులు, మద్రాసు

ఘనసారచందిని

ఎరువు, తెలువు, పసిమి, తురుపుగల శ్రీఘ్ర మన్మథవ్యాధులను అందించును సీసా రు 2-4 - అ పావమునకు దందివి ఆకర్షక సీసా రు 1. పోస్టేజ్ ప్రత్యేకం ఏ. కే ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద పదార్థాలు, పెరియమేట్ వెల్లూరు జిల్లా.

వాయిదా వ్యాపారముల కంట్రోలు చట్టము

పార్లమెంటులో చర్చ

ఢిల్లీ, ఏప్రిలు 24 నేడు ఇండియా పార్లమెంటులో పారిశ్రామికశాఖా మంత్రి హరికృష్ణ మహతాబుగారు వాయిదా వ్యాపారముల కంట్రోలు చట్టమును ప్రతిపాదించిరి ఈ చట్టమునుగూర్చి నేడు సభలో చర్చ జరిగిన పిమ్మట దానిని పరిశీలించు నిమిత్తమై ప్రత్యేక కమిటీ నియమింపబడవలెనని తీర్మానింపబడెను

ఈ చిత్తు చట్టమును గూర్చి ఉపన్యసించుచు రామబాధగోయింకాగా రిట్లు చెప్పిరి ఈ చట్టము చాలా అవసరతకగా తయారు చేయబడింది. అపవ్యయంగా రచింపబడి నిరోధింపబడింది. ఇది వాయిదా వ్యాపారములను నిర్బంధించుచున్నదో నిషేధించుచున్నదో బోధపడుటలేదు ఇటువంటి చట్టము చిన్న వ్యాపారస్థులకు చాలా అన్యాయకము

పారిశ్రామిక శాఖా మంత్రి హరికృష్ణ మహతాబ్ గారు ప్రత్యుత్తర మిచ్చుచు యిట్లు చెప్పిరి 1950 సం॥ ఫిబ్రవరి నా సము లో యీవ్యవహారవిషయమై ప్రతిపాదింపబడిన చట్టములోని నిబంధనలే చాలా వరకు యీ చట్టములో ఉంచబడినవి కొన్ని ప్రాతిపదికమైన సూత్రములు కూడా చేయబడినవి వాయిదా వ్యాపారకమిటిని ఒకమనిషి ఏర్పాటుచేయవలెనని యిప్పుడు తయారుచేసిన యీ చట్టములో నిబంధింపబడినది. కాని యీ కమిటీయొక్క వ్యవహార నిర్వహణవ్యయమును ఎవరు భరించెదరని టి టి కృష్ణమాచారిగారు ప్రశ్నించిరి వాయిదా వ్యాపార సంఘములను సక్రమమైనవిగా పరిగణించి చేర్చుకొనుటకు తగు సూచనలు చేయబడును ఈ రుసుములవల్ల లక్షరూపాయలు సులభముగా చేకూరును. ఆ మొత్తముతో పైచెప్పిన వాయిదా వ్యాపారకమిటీ యొక్క ఖర్చు భరించవచ్చును ఈ చట్టము రాజ్యాంగ శాసన విరుద్ధము చేయెడల ఆవిషయమును సుప్రీంకోర్టువారు నిర్ణయించవలసినదే.

ఈ చట్టమును పెరెక్టు కమిటీ పరిశీలించు నిమిత్తమై నియోగించవలసినది

అనంతరము శ్రీ జస్టిస్ కమల ప్రాసిడెంటు ఫండు, బోనసు స్కీములు నియంత్రణ చట్టము ఆమోదింపబడెను.

ఎలక్ట్రిక్ రైలులో అగ్నిప్రమాదం

93 మంది దుర్మరణం

యోకోహామా, ఏప్రిల్ 24 ఇక్కడ ఒక ఎలక్ట్రిక్ రైలులో సంభవించిన అగ్నిప్రమాదం వల్ల 93 మంది ప్రయాణీకులు దుర్మరణం పాలైనారు 89 మందికి పైగా గాయపడ్డారు.

క్రీడారంగం

ఇంటర్ రైల్వే హాకీ

హైదరాబాద్, ఏప్రిల్ 25 ఆలిండియా ఇంటర్ రైల్వే హాకీ టూర్నమెంటులో నిన్న సాయంకాలం విశాఖ స్టేట్ రైల్వేజట్టు సౌత్ ఇండియా రైల్వేజట్టును 6-1 గోలులతో ఓడించెను వేరొక ఆటలో అయోధ్యా రిజర్వ్ జట్టు జి ఐ పి రైల్వేజట్టును ఒక గోలుచేసి ఓడించెను. నిజాం స్టేట్ రైల్వేజట్టులో వెంకటస్వామి, రాజయ్య, రుద్రవేలు, అహమ్మద్ ఖాన్‌లు ఆటలో మంచి నైపుణ్యం ప్రదర్శించిరి.

ఎం సి సి హాకీ టూర్నమెంటు

మద్రాసు, ఏప్రిల్ 25: మద్రాస్ క్రికెటుక్లబ్బు నడుపుతున్న హాకీ టూర్నమెంటులో చెంగల్పూరు కాపర్సు మైనరుజట్టు వారు కోలాపుర్ గ్రీన్స్‌జట్టును రెండు గోలులు చేసి ఓడించి సెమీఫైనల్సుకు వచ్చిరి గత సంవత్సరం యీ టూర్నమెంటులో చెంగల్పూరు కాపర్సు మైనర్సుజట్టు గెలుపొందియున్నది

మైసూరు స్టేట్ టెన్నిస్

బెంగుళూరు, ఏప్రిల్ 25 మైసూరు స్టేట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పు పోటీలలోనిన్న సాయంకాలం జరిగిన ఆటల ఫలితము లిట్లున్నవి పురుషులు సింగిల్సు - వోవెక్, వేదనాయకంను, బి ఆర్ కళాని పరి, మూర్తి, కె ఎస్ నిపరి, ఎన్ మాధవరావు, బి టి వేలును ఓడించిరి స్త్రీలు సింగిల్సులందు సౌవనూర్ నవాబ్ జాదీ, మిసెస్ యాంకోవిచ్‌ని ఓడించెను స్త్రీల డబుల్సులో మిసెస్ గురదాసు మిసెస్ హేలేబు మిసెస్ ఇసాట్, మిసెస్ బ్యూమంట్‌ను ఓడించిరి

జయభారత్ యునైటెడ్ క్లబ్బు

మద్రాసు, ఏప్రిల్ 25 జయభారత్ యునైటెడ్‌క్లబ్బు 21 వ వార్షికోత్సవము గత ఆదివారంనాడు కార్పొరేషన్ స్పెషల్ ఇంజనీరు పమ్మి రామస్వామిశెట్టిగారి అధ్యక్షతన జరిగినది ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు సంగబడినవి క్లబ్బు నిధికిగాను కారుపర్తి సాంబయ్య, కొండా సుబహ్మణ్యం, బొగ్గల వెంకటకృష్ణయ్య కొంపల బాలసుబ్రహ్మణ్యశెట్టిగారలు బి కాళ వెంకంగిరి

ఒలంపిక్ ఆటలలో రష్యా పాల్గొనే సూచన

మాస్కో, ఏప్రిల్ 24 పోవియట్ యూనియన్ ఒలంపిక్సు కమిటీని నియమించెను దీనినిబట్టి ఒలంపిక్ ఆటల పోటీలలో రష్యా పాల్గొన దలచుకొన్నదని తెలుస్తున్నది ఆటలలో పాల్గొనవలసిందిగా ఒకదేశము ఆహ్వానించుటకు ముందు ఆదేశంలో ఒలంపిక్సు కమిటీ ఒకటి ఏర్పడుట అవసరము కాకాలం ఒలంపిక్ పోటీలు ఫిబ్రవరిలో జరిగేలోను, వేసవికాలం ఆటల పోటీలు హెల్సింకీలో జరిగేలోను జరుగుచుంటే

ధాన్యం సేకరణకు రూ 16 కోట్ల బోనసు

తిరుమలరావుగారి ప్రకటన

ఢిల్లీ, ఏప్రిలు 24 దేశమన్యంలోని ధాన్యం సేకరణ సందర్భంలో 1948-49 సం॥ మొదలు 1950-51 సం॥ వరకు బోనసుల క్రింద రూ 16 కోట్లు చెల్లింపబడెనని నేడు ఇండియా పార్లమెంటులో ఆహారశాఖ సహాయమంత్రి యం తిరుమలరావుగారు చెప్పిరి ఈ సంవత్సరము జనవరి 1 తేదీ నుండియు బోనసు పద్ధతి సవరింపబడినదని చెప్పిరి దేశమధ్యంలో మిగులుగా నున్న ధాన్యం తాలూకు సేకరణకు బోనసు యివ్వబడదు ఎగుమతి చేయబడే ధాన్యం కోటాలో సగమువకు పైబడినధాన్యానికి ఒక క్రమపద్ధతిగా బోనసు ప్రమాణం ఉండును దిగుమతి యగు ధాన్యం విషయములో అది కోటాపరిమితి లోపలున్నప్పుడు బోనసు యివ్వబడును. వప్పుధాన్యాలకు బోనసు లేదు

గత 3 సంవత్సరములలోను బర్మానుంచి బియ్యం మాత్రమే దిగుమతియైనది. 1948 లో 497,000 టన్నులు ధర మణుగు 1 కి రూ 18-9-9 మొదలు రూ 19-12-8 లు చొ॥ 1949 లో 878,000 టన్నులు మణుగు 1 కి రూ 19-1-8 మొదలు రూ 19-12-8 చొ॥, 1950 సం॥ లో 1,78,000 టన్నులు మణుగు 1 కి రూ 19-9-6 మొదలు రూ 20-9-2 వరకు.

ఆహారధాన్యాల కొనుగోలు: ప్రభుత్వపద్ధతి

డిప్యూటీమంత్రి ప్రకటన

ఢిల్లీ, ఏప్రిల్ 24 నేడు ఇండియాపార్లమెంటులో ఆహారశాఖ సహాయమంత్రి యం తిరుమలరావుగారు ఆహారధాన్యాల కొనుగోలు విషయములో ప్రభుత్వం ఈ క్రింద పద్ధతినను సరించుచున్నదని వివరించిరి

లాభంగాని, నష్టంగానిలేని పద్ధతి నేనను సరించుచున్నది ఆయాధాన్యమునకు సంవత్సరారంభములో నే ఒక ధరప్రమాణము నిర్ణయింపబడును దేశములోని వేర్వేరుప్రాంతాల ధాన్యం కొరకే అవద్దనుండి ధరలు రేట్లు తెలిసికొని నిర్ణయించడమునకు కాని, నికరంగా లెక్కకట్టిన ధరలనుబట్టి అవసరమైన సర్దుబాటు తరువాత చేయబడును 1948-44 నుంచి 1947-48 వరకు యీధాన్య వ్యాపారంలో ప్రభుత్వానికి నికర లాభం రు 58 లక్షలు మాత్రమే

ధాన్యం ఖరీదు రవాణా ఖర్చులు గోదాముల ఖరీదు ఇతర ఖర్చులుక్రింద 1950-51 సం॥ లో రు 89 కోట్ల 8 లక్షలు ఇండియాలో చెల్లింపబడెను

1949-50 సం॥ లో రూ 24 కోట్ల 6 లక్షలు ఇండియాలో చెలింపబడెను 1948-49 లో రూ 45 కోట్ల 71 లక్షలు చెల్లింపబడెను

ఇండియాలో గాని విదేశాలలో గాని 1950-51 సం॥ నులో రూ 48 లక్షలు అడ్వాన్సుగా యివ్వబడెను. 1949-50 లో రూ 8 కోట్లు యివ్వబడెను రూ 90 కోట్ల 48 లక్షలు 1948-49 లో యివ్వబడెను

విదేశాలలో కొనినటువంటి ఆహారధాన్యాలకు 1950-51 లో రూ 90 కోట్ల 80 లక్షలు చెల్లింపబడెను 1949-50 లో రూ 92కోట్ల 54 లక్షలు. 1948 49 లో రూ 110 కోట్లు 66 లక్షలు.

మొత్తము ఖర్చు ఆహారధాన్యాలక్రింద 1948-49 లో రూ, 186 కోట్లు 85 లక్షలు 1949-50 లో రూ 124 కోట్ల 63 లక్షలు 1950-51 లో రూ 180 కోట్లు 55 లక్షలు

టిక్కెట్లులేని ప్రయాణీకుల వల్ల రూ 3 కోట్ల నష్టం

ఢిల్లీ, ఏప్రిలు 24 నేడు ఇండియా ప్రభుత్వరైల్వే శాఖ ఉపమంత్రి కే సంతానం గారు ఇండియా పార్లమెంటులో పి సి సుబాహాగారి ప్రశ్నకు సమాధానంగా యిట్లు చెప్పిరి టిక్కెట్లు లేకుండా రైళ్లలో ప్రయాణంచేసే వాళ్ళమూలంగా ప్రతి సంవత్సరం రైల్వేవారికి సుమారు రూ 2 లేక 3 కోట్ల ఆదాయము నష్టమగుచున్నది అటువంటి ప్రయాణీకులు కొందరు పట్టుబడినప్పిమ్మట చేయబడిన వసూలు 1948 సం॥లో రూ 1 86 లక్షలు 1949 లో రూ 195 లక్షలు 1950 లో రూ 187 లక్షలు.

భారతభూభాగంపై పాకిస్థానీల దాడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 1950 లో రాజస్థాన్ సరిహద్దుమీద పాకిస్థానీయులు సుమారు 160 సార్లు దాడులు జరిపారనీ, 1951 లో మొదటి 3 నెలల్లోనూ 41 సార్లు దాడులు జరిగాయనీ, గోపాలస్వామి అయ్యంగారు పార్లమెంటులో ఈవేళ ప్రకటించిరి.

రాజస్థాన్‌లోనూ పాటియాలా, తూర్పు పంజాబు సంస్థానాల యూనియన్ లో నుప్రజా ప్రభుత్వాలను నెలకొల్పటానికి ప్రయత్నాలు జరుగుతున్నవనీ, ఈ ప్రయత్నాల త్వరలోనే ఫలించి క్రియారూపం ధరించవలసనని అనుకుంటున్నామనీ, గోపాలస్వామి అయ్యంగారు చెప్పిరి

హిమాచల్ ప్రదేశ్ నుంచి పంజాబుకు 526 6 ఎకరాల భూమి, పంజాబు నుంచి హిమాచల్ ప్రదేశ్‌కు 31,650 ఎకరాల భూమి పకటా చేయబడిందని ఆయన చెల్లడించిరి

మదరాసు ధరలు

మదరాసు ఏప్రిలు 25.

బంగారు పెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1 కి ఎడ్డుగుమ్మడి పేల్చుటాకుతోనూ రు 80 8 0
పెద్దా బంగారు తులం 118 12 0 మూడ బంగారు 116 10 0 కిమిటెండి తులం 100 8 (రెడి) 205 0 0 పెండి తులం 1 8 2 1 6
వేరుశెనగ (531 పౌ 1 కి ఎక్కువకాని గింజలు పెపిస్ లేకుండుతూతో నగదు) కొనడి కోరమండల్ రు 232 223
కరి రు 229 0 0
పేటిళవసగనూనె ఎక్సుపెలర్ బిలో పెల్లు యస్ ఎ (550 పౌ)కు రు 462 463
పెంబాయి నూనె (37½ పౌనెలు గల డబ్బా) ఒక్కటి కిలాలా రు 40 0 9
పుంగనూరు పుంగనూరు రు 90 8-0

అమెరికాలో కొత్తరకం అణ్వస్త్రాల తయారీ

డ్రూపియర్సన్ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 24 అసాధారణమైన శూరణ శక్తిగల కొత్తరకం అణ్వస్త్రాలు అమెరికాలో తయారు అవుతున్నాయనీ, ఈ అస్త్రాలను పరీక్షార్థం ఎనికిటాక్ ద్వీపాలలో త్వరలోనే ప్రయోగించడం అవుతుందనీ డ్రూపియర్సన్ ఈ వేళ చెల్లడించాడు అమెరికా మూడు కొత్తరకాల అణ్వస్త్రాలు తయారుచేసిందట అవి, ఒకటి, కొత్తరకం ఆటంబాంబులు, రెండు, శతఘ్నులలో ఉపయోగించదగిన ఆటంబాంబులు, మూడు, రేడియో ఆక్టివ్ అస్త్రాలు.

ఆజాద్ ఫౌజ్‌కు సాయం

భాస్లే హర్షం

బొంబాయి, ఏప్రిల్ 23 భారత ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ ఆజాద్ హింద్ ఫౌజ్ సహాయసంఘానికి (ఐ ఎన్ ఏ ఇన్ క్వైరీ రిలీఫ్ కమిటీ) అధ్యక్షత్వం వహించడం చాలా ప్రశంసనీయంగా వుందని మాజీ ఆజాద్ హింద్ ఫౌజ్ మేజర్ జనరల్ కె భాస్లేగారు ఈవేళ యిక్కడ అన్నారు ఆజాద్ హింద్ ఫౌజ్ సహాయసంఘానికి అధ్యక్షులైన భాస్లేగారు ఢిల్లీలో పైచెప్పిన ఈ రెండు కమిటీల సంయుక్త సమావేశానికి హాజరై, బొంబాయికి ఇవాళే తిరిగివచ్చిరి

భాస్లేగారు ఢిల్లీలో ప్రభుత్వమంత్రులను పార్లమెంటు సభ్యులను కలుసుకొని మాజీ ఆజాద్ హింద్ సైనికుల పునరుద్ధరణాకార్యక్రమ గురించి వారికి సవివరించిరి

సంయుక్తసంఘ సమావేశంలో ప్రధాన మంత్రికి చక్రవర్తి ప్రణాళిక ఒకటి నివేదించబడిందనీ, ఆజాద్ హింద్ సైన్యాన్ని స్వతంత్ర భారత సైన్యంలో కలిపివేయాలని ఆ ప్రణాళికలో తాము సూచించితిమనీ, భాస్లేగారు చెల్లడించిరి కాని భారత ప్రభుత్వము ఇప్పుడు తమ పాతసైన్యాన్నే తగ్గిస్తూవున్నందువల్ల ఆజాద్ హింద్ ఫౌజ్ వారినందర్నీ ఏకముత్తంగా వెంటనే చేర్చుకోమని ఒత్తిడిచేయటం తమకు భావ్యంకాదనీ, అందుచేత ప్రస్తుతానికి లాంఛనప్రాయంగా అర్హులైనవారిని కొద్దిమందినిమాత్రం చేర్చుకోవాలని తాము కోరుతున్నామనీ, భాస్లేగారు చెల్లడించిరి

ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికులతరఫున బాకీలు పెన్షన్ బాకీలు తీర్చివేయాలన్నది ఈ సమస్యాత్మక ప్రణాళికలోని రెండవఅంశం ఆజాద్ హింద్ ఫౌజ్‌వారిని సైన్యంలో తిరిగి చేర్చుకోడానికి వీలుకాని పక్షంలో పోలీసు, హోంగార్డ్సు, మొదలైన శాఖల్లోనైనా వారికి ఉద్యోగాలు యిప్పించాలని కోరడమైంది చిన్న యెత్తున వ్యాపారం ఏదైనా పెట్టుకోవడానికి ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికులకు ప్రభుత్వం ఋణాలు ఇప్పాలనికూడా వారు కోరిరి

ఆజాద్ హింద్ ఫౌజ్‌లో వైద్యులుగా పని చేసినవారు భారతప్రభుత్వ సైన్యంలో ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టుకోవచ్చునని ప్రభుత్వం ఈ వేళ ప్రకటించింది

ఉత్తర ప్రదేశ్‌లోనికి ఎడారి విస్తరణ

భూనిర్వహణ బోర్డువారి నివేదిక

లక్నో, ఏప్రిలు 23 రాజపుత్ర స్థానాలలోని ఎడారి రోజు రోజుకు ఉత్తరప్రదేశ్‌లోని పడమటి జిల్లాలను ఆగ్రా జిల్లాలోనికి మథుర జిల్లాలోనికి త్రోసికొనివచ్చుచు విస్తరించుచున్నదని ఉత్తరప్రదేశ్ భూ నిర్వహణ బోర్డువారు తమ అభిప్రాయమును ప్రకటించిరి ఈవిధంగా ఎడారిప్రాంతము పెరుగుచు విస్తరించుటకు వారు చాలుగు కారణములు వివరించిరి. మహాభారత పురాణ ప్రసిద్ధమురైన బృందావన అరణ్యము మహావనము అవబడే అరణ్యములు క్రమేణ వళించి క్షీణించి అదృశ్యమైపోవుచున్నవి ఈ ప్రాంతములో పశువుల మేతలేదు వర్షపాతము లేకపోవుట అందుకు కారణము గాడ్పులవల్ల ఎడారి యిసుక ఎగురగొట్టుకొని వచ్చుచున్నది ఇసుకదిబ్బలు ఏర్పడుచున్నవి ఈ విషయముగూర్చి పరిశీలించి ఏమిచేయవలెనో సూచించుటకై భూ సైనిక శాస్త్రవేత్త నొకనిని నియమించవలెనని బోర్డువారు సిఫార్సుచేసిరి

భూమి కొనికొనిపోకుండా కాపాడుటకై కొన్ని నిబంధనలను కూడించుటకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వము పూనుకొన్నది గంగా, యమునా, చంబల్, సోన్‌వంటి పడుగు భూమిని విశేషముగా కోసివేయుచున్నది భూమియొక్క సారములను కాపాడుటకై కొన్ని నిబంధనలు కూడింపబడును వ్యవసాయ జలాధారములను శుభ్రముగా వినియోగించు కొనుటకు కట్టుబిట్టములు చేయబడును

సూయజ్ ప్రాంతంలో బ్రిటిష్ సేనలు

యుద్ధసమయంలో అనుమతిస్తూ ఈజిప్టు ప్రతిపాదన

కైరో, ఏప్రిలు 24 1936 సం॥ ఆంగ్లో ఈజిప్టన్ ఒప్పందాన్ని సవరించే విషయమై బ్రిటన్‌చేసిన ప్రతిపాదనలకు నేడు ఈజిప్టు సమాధానమిచ్చినది ఈసమాధానపు వివరాలు తెలియటంలేదు కాని, బ్రిటిషు సూచనలు అసంతృప్తికరంగా ఉన్నవని ఈజిప్టు అందులో స్పష్టపరచి, తాను వేరే ప్రతిపాదనలను చేసినట్లు తెలుస్తున్నది

అధికారరీత్యా వస్తున్న వార్తలను బట్టి ఈజిప్టు సూయజ్ ప్రాంతం నుంచి బ్రిటిషు సేనలు క్రమక్రమంగా నిష్క్రమించాలని కోరినదనీ, అయితే యుద్ధ ప్రమాదం ఏర్పడితే, అవి తిరిగి రావటానికి అంగీకారాన్ని వెల్లడించినదని తెలుస్తున్నది

ఈజిప్టు జవాబును బ్రిటిషు విదేశాంగ మంత్రి జార్జిలాండ్సే బ్రిటిషు రాయబారి జీ జెస్సీకి అందజేశారు

కొత్త ప్రతిపాదనలు మధ్య ప్రాచ్య రక్షణకే ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నవి కాని, వివాదకారణమైన సుడాన్ భవిష్యత్తుకు అంత ప్రాధాన్యతనేమి ఇవ్వటం లేదని లండన్ పరిశీలకులు భావిస్తున్నారు

దొంగల ననుకరించి దెబ్బలు తిన్న యువకులు

బ్రోడ్ ఏప్రిల్ 24: పులివిగూడి వాకిట పెటుకున్న వక్క మృత్యువు వాతపడింది కర్టన్ గ్రామంలో ఇటీవల ఇలాంటి సంఘటనే జరిగింది

ఆ గ్రామానికిచెందిన ఇరువురు యువకులు సౌరాష్ట్రంలోని గజదొంగలూఎత్ అరని అనుయాయులవలె వేషాలు వేసుకుని రాత్రివేళ ఆ గ్రామంలోని ప్రతి ఇంటికీవెళ్లి తలుపులు తట్టారు ప్రజలు ఆ ఇరువురినీ పట్టుకుని దొంగలేమో అని భ్రమపడి దేహశుద్ధిచేశారు అతరువాత కాని ఆ ఇద్దరు ఎవరో ఐయ ఎరిగి కాదు

పసిఫిక్ ఒప్పందాలపై డలెస్ వివరణ

బ్రిటన్‌తోగల భిన్నాభిప్రాయాల ప్రస్తావన

టోక్యో, ఏప్రిల్ 23 జపాన్‌తో అమెరికా చేసుకొన్న తలపెట్టిన రక్షణ ఒప్పందాన్ని సమర్థించి, జపాన్‌లో శాలుగు డివిజన్ల అమెరికన్ సైన్యాన్నీ, బలిష్ఠమయిన నౌకా, వైమానిక దళాలనూ నిలపటానికి వీలవుతుందని తెలుస్తున్నది

"ఇతర స్వతంత్ర దేశాలకు చేటికీ అవ్వయించని నిర్బంధాలను జపాన్‌మీద విధించటానికి అమెరికా అంగీకరించదు" అని ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధిగా జపాన్ శాంతి ఒప్పందానికి సంప్రదింపులు సాగిస్తున్న డలెస్ నేడిక్కడ ప్రకటించారు తాయన ఈవేళ అమెరికాకు బయలుదేరారు.

యునైటెడ్ స్టేట్స్ ఎండ్ వరల్డ్ రిపోర్టు పత్రిక విలేఖరితో జరిపిన ఒక సంభాషణలో, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, జపాన్‌లతో అమెరికా చేసుకోదలచిన ఒప్పందాలను గురించి డలెస్ ఈ విధంగా వివరించారు.

"అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లు తలపెట్టిన రక్షణ ఒప్పందం కింద 8 దేశాల ప్రతినిధులతో నూ ఒక సంప్రదింపుల సంఘం నెలకొల్పబడుతుంది ఈసంఘం రక్షణ సమస్యను సమీక్షించి సమస్యగా వ్యవహరిస్తుంది ఈ ఒప్పందం కింద ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లలో అమెరికన్ సేవలను నిలిపి ఉంచటం జరగదు ఉభయ దేశాలనూ రక్షించటానికి ఉపయోగించే స్థావరాలు ఇతర రక్షణ కూడా ఆప్రాంతంలోనే ఉన్నవి

అసలు ఈ ఒప్పందపు ఉద్దేశ్యం ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌ల మీద దాడి జరిగితే, అమెరికన్ సమరశక్తి తిరుగుబాటు ప్రయోగించబడుతుందని స్పష్టంచేయటమే ఈసమరశక్తి పనిచేయటానికి ఏ ప్రాంతాలను రక్షించాలో అక్కడే ఉండవలసిన అవసరంలేదు.

ఒప్పందాల సమన్వయం

ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, అమెరికాల సమిష్టి రక్షణ ఒప్పందంవల్ల, జపాన్ ఆయుధధారణపట్ల ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లకు గల భయ పందేహాలు తగ్గిపోగలవు అందువల్ల ఈ ఒప్పందం జపాన్ శాంతి ఒప్పందాన్ని మరింత సామరస్యపరుస్తుందని చెప్పవచ్చును ఇప్పుడు ఫిలిప్పీన్స్‌తో ఉన్న ఒప్పందాలన్నీ జపాన్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లతో జరగబోతున్న ఒప్పందాలనూ అన్నీ ఒక దానితో ఒకటి సంబంధించినవి ఇవన్నీ కలిసి ఒకటిగా తయారుకావచ్చును

అమెరికారక్షణశ్రేణి

ప్రెసిడెంట్ ట్రూమన్ పసిఫిక్ విధానాన్ని పట్టి ఉత్తరాన అలూషియన్ దీవులు మొదలుకుని జపాన్, ర్యుక్యూలకుండా, ఫిలిప్పీన్స్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లవరకూ అమెరికా రక్షణశ్రేణి వ్యాపిస్తున్నది ఈ ఏర్పాటు అట్లాంటిక్ ఒప్పందమంతి కట్టుదిట్టాలతో లేకపోయినప్పటికీ ఈద్వీపశ్రేణి రక్షణకు చాలావరకు ఉపకరించగలదు ఇందులో ఎవ్వరూకూడా మళ్లీ జపాన్ కొప్పనైనకాలాన్యంగా తయారుకావాలని కోరరు

బ్రిటన్‌తో అభిప్రాయభేదాలు

ఫార్మోజా భవిష్యత్తు, జపాన్ శాంతి ఒప్పందంలో కమ్యూనిస్టుచైనా పాల్గొనుట మొదలైన సమస్యలపై అమెరికా, బ్రిటన్‌లకు భేదాభిప్రాయాలున్నవి వీటి త్వరగా ఒప్పందం చేసుకోవలసిన అవశ్యకతనుబట్టి ఉభయులూ సమాధానపడగలరని అభిప్రాయపడుతున్నాను రష్యా ఉద్దేశంయేమైతే జపాన్ కేవలం ఒక మరుభూమివలె తయారుకావలెనన్నట్లు కనిపిస్తున్నది

దూరప్రాచ్య సమస్యలపై అమెరికా, బ్రిటన్‌ల విభేదాలను పరిష్కరించదలచినట్లు డలెస్ త్వరలోనే బ్రిటనుకు వెళ్లవచ్చునని తెలుస్తున్నది

బ్రిటన్‌లో అమెరికన్ రాయబారిగా పని చేసిన లూయిస్ డగ్లస్ నేడు న్యూయార్క్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ, దూరప్రాచ్య సమస్యలపై బ్రిటిష్, అమెరికాలకు ఏర్పడ్డ విభేదాలు ఆచరణ పద్ధతులను గురించేకాని ఆశయభేదంవల్ల కాదని అన్నారు

ముసాయిదాలపై ఢిల్లీలో ఆలోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 జపాన్ శాంతి ఒప్పందంమీద అమెరికా, బ్రిటన్‌లు అందజేసిన ముసాయిదాలను భారతప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చినది

బ్రిటన్ అమెరికాల భేదాభిప్రాయం

న్యూయార్క్, ఏప్రిల్ 23: విదేశాంగ వ్యవహారాల్లో బ్రిటన్‌కు అమెరికాకు అభిప్రాయభేదాలు కొద్దిగా పొడచూపాయనీ, కాని ఈ అభిప్రాయభేదాలు లక్ష్యాలను గురించినవి కాక ఆలక్ష్యాలను సాధించడానికి అవలంబించవలసిన క్రియా విధానాలకు సంబంధించినవిగా కనపడతున్నాయనీ, బ్రిటన్‌లోని మాజీ అమెరికన్ రాయబారి జాన్ డగ్లస్ ఈవేళ యిక్కడ ప్రకటిస్తూ అన్నారు "బ్రిటన్ ప్రభుత్వమాజీ అధికారులు అమెరికన్లు కొందరు మాట్లాడుతున్నారు తూర్పు దూరప్రాచ్య వ్యవహారాల్లో బ్రిటన్‌తో ఏకీభవిస్తున్నారు అంటూ

బళ్లారి టి. రాఘవగారి స్మారక దినోత్సవములు

విజయనగరంలో స్థానం నరసింహారావుగారికి సన్మానం

విజయనగరం, ఏప్రిల్ 20 రాఘవ స్మారక దినోత్సవ సంఘ అధ్యర్యములఇచ్చట ఈ 16, 17, 18 లలో బళ్లారి టి రాఘవాచారిగారి స్మారక దినోత్సవములు జరిగినవి మొదటిరోజా వేదుల జగన్నాథరావుగారు స్థానం నరసింహారావుగారికి సన్మాన పత్రము సమర్పించిరి.

నరసింహారావుగారి అధ్యక్షోపన్యాసానంతరము దివాకర్ల వేంకటావధాని గారు ఆంధ్ర నాటక ఆరంభ దశలుగూర్చి ఉపన్యసించిరి కవిరాజ మెమోరియల్ క్లబ్‌వారు 'ప్రగతి' నాటికను, కారణా నాట్యమండలివారు 'జమీందారు' నాటకమును ప్రదర్శించిరి రెండవరోజా గుండిమెడ వెంకటసుబ్బారావుగారు శాస్త్రీయ నాటకములను గూర్చి ఉపన్యసించిరి. నర్వనకళా సమితివారు 'ప్రతిఫల

TESLA

నిర్దుష్టంగా పనిచేయునట్లు
దేనికదే
ప్రత్యేకంగా తయారు చేయబడిన
టెస్ లా రేడియోలు

ఈ అందమైన రేడియోలల్లో దేనినైనా ఎన్నుకొనండి.

టెస్‌లా లార్గో



6 డ్యూయల్ ప్రయోజనముల వాల్వు మూవర్ హెడ్ కి వాల్వుల పనిచేయును అందమైన వాల్‌నట్ పెట్టెలో అమర్చబడినది ఏ సి మెయిన్సు మీద పనిచేయును. ఖరీదు రు 620/- లు.

టెస్‌లా ఏరీ



శక్తివంతమైన 5 డ్యూయల్ ప్రయోజనముల వాల్వు రిసీవరు బాగ పాలిష్‌చేసిన వాల్‌నట్ పెట్టెలో అమర్చబడినది ఎసి/డిసి మీదర్లలోను ప్రత్యేకంగా కాలిబ్రేట్ చేయబడిన ఇండియన్ తయారీ ఏసి మెయిన్సుమీద పనిచేయును. ఖరీదు రు 390/-.

టెస్‌లా పయనీర్

5 డ్యూయల్ ప్రయోజనముగల వాల్వు ఏసి/డిసి పెట్టె పోతపోసిన ప్లాస్టిక్ పెట్టెలో అమర్చబడినది ఖరీదు రు 335/-.

వాటిని నేడు మీ టెస్‌లా డీలరువద్ద చూడండి.
టెస్‌లా (ఇండియా) రేడియో
కార్పొరేషన్ లిమిటెడ్,
11/13, వోర్లీనాకా రోడ్, బొంబాయి 1

ANY TIME - ANYWHERE WITH TESLA

భద్రతతో సేవ తూడిన

ఓరియంటల్
గవర్నమెంటు సెక్యూరిటీ
లైఫ్ అష్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్
(1874 లో స్థాపితం)

1950 లో రు 20 50 కోట్ల విలువకు పైగా
కొత్తపట్టాలు జారీ చేయబడినవి.

తిరిగి 1950 లో కూడా భారతీయ భీమారంగంలో ఓరియంటల్ అగ్రస్థానం ఆక్రమిస్తున్నది. ఇండియాలో అన్నిటికన్న పెద్దదైన ఈ జీవిత భీమాసంస్థ ఒకగొడి భద్రతతో కూడిన పొదుపు పథకాలు తమ నిశ్చల విశ్వాసాన్ని ఇటీవల తమకు తెలిపిన భారత ప్రజానీకాన్ని ఓరియంటల్ కూడా అభినందిస్తున్నారు.

నిధులు రు 60,00 00,000 కి పైగా

తమ ప్రధాన సంస్థయైన ఓరియంటల్ గవర్నమెంట్ సెక్యూరిటీ లైఫ్ అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్‌తోనే ఓరియంటల్ 'ఫైర్ అండ్ జనరల్' సంస్థకూడా తనిలో తేడా ప్రజానీకానికి అట్టి అత్యున్నత స్థాయికి చెందిన సేవను, భద్రతను ఒసగ గలదు.

ఆమోదింపబడిన మూలధనం	.. ...	రు. 3,00,00 000
జారీచేసిన చందా పడిన మూలధనం	..	రు 1,00 00 000
పెట్టుబడి పెట్టిన మూలధనం	... .	రు 50,00,000

ఓరియంటల్
ఫైర్ అండ్ జనరల్
ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
(ఓరియంటల్ గవర్నమెంట్ సెక్యూరిటీ లైఫ్ అష్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌కు అనుబంధమైన సంస్థ)
ఇండియా అంతటా శాఖలు, ఏజెన్సీలు కలవు

ఇంకా ఇంకా విమానంలో ప్రయాణం చేయండి
ఎయిర్వేస్ ఇండియా
దిగువ పోట్లకు షెడ్యూలు సర్వీసు :—
బాగ్‌డోగ్రా (డార్జిలింగ్), పెంగుఝూరు, భువనేశ్వర్ (కటక్), బొంబాయి, కలకత్తా, ఢాకా, డిబ్రుగర్, (మోహన్‌బారీ) గౌహతి (షిల్లాంగ్) మద్రాసు, నాగపూర్, విశాఖపట్టణం
ఫోన్ 84344 & 86194
Grams "AIRAID"
ఎయిర్వేస్ (ఇండియా) లిమిటెడ్ కన్నెమెరహోటల్ అనెక్సు, మౌంట్ రోడ్డు, మద్రాసు.

మహారాజా బీడి ఉపయోగిసిరి
మహారాజా బీడీ
T.M T.M
V.S.N
MAHARAJA BEEDI FACTORY RANIPET.

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.

అనంతరాజుపేటలో అగ్నిప్రమాదం

150 పాకలు కాలిపోయినవి

అనంతరాజాపేట, ఏప్రిల్ 26: నిన్న ఉదయం 10 గంటలకు ఈ గ్రామములో అగ్నిప్రమాదము సంభవించి పూరిలో 3/8 భాగము కాలిపోయినది 150 పూరిల యిండ్లు కాలిపోయి, 600 మంది నిర్వాసులై యున్నారు. పంచాయతీబోర్డు అధ్యక్షుడు కి వెంగల్ రెడ్డిగారు విశ్వ జాగ్రత్తలతోనూ, అతి సాహసముతో పనిచేసి, బాధితులకు సహాయము చేసిరి. కడపనుండి రెండు ఫైర్ ఇంజన్లువచ్చి మంటలను తగ్గించినవి. (ఒ. వి)

పులివెందల చర్చి తగాదా

కడప సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు తీర్పు

కడప, ఏప్రిల్ 26: పులివెందల్లో ఇటీవల కట్టిన క్రైస్తవాలయ భవనముపై హక్కు లండన్ మిషన్ సొసైటీ వారికే కలదనియు, తెలుగు చర్చి కొన్నిలబారికి అందుపై యెట్టి హక్కును లేదనియు స్థానిక సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటుగారు ఈ 16 వ తీర్పు నిచ్చిరి తెలుగు చర్చి కొన్నిలబాటు లూ క్రైస్తవాలయమును తమ అధీనమువందుంచుటకు ప్రయత్నించుటఅన్యాయమని కోర్టువారుభావించి, అవలి పక్షమువారికైన ఖర్చుల నిచ్చుకోమని పురమాయించిరి లండన్ మిషన్ సొసైటీ తరపున ఎస్ కుంబ్బారావు, తెలుగు చర్చి కొన్నిలు తరపున కె శ్రీనివాసరావుగార్లు వాదించిరి. (స్వ వి)

ప్రైవేటు పరీక్షలకు ప్రభుత్వ ఆమోదము

హైదరాబాదు, ఏప్రిల్ 28 హైదరాబాదు ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రవేశ పరీక్షను, హైదరాబాదు సంస్థాన హిందీ ప్రచార సభ వారి భూషణ పరీక్షను, అలహాబాదు హిందీ విశ్వ విద్యాలయమువారి మధ్యమ పరీక్షను గుర్తించు విషయమై హైదరాబాదు ప్రభుత్వమువారు సమగ్ర సమాలోచన జరిపి, ప్రస్తుతమునకు ఒక సంవత్సరముపాటు (1952 ఏప్రిల్ వరకు) మాత్రము గుర్తించుటకు నిశ్చయించిరాని శాశ్వత మోదమును గురించి అప్పుడు పునరాలోచింతురు

ఉద్యోగము లిచ్చునప్పుడు మొదటి అవకాశము మెట్రిక్యులేట్లకును, తర్వాత మిడిల్ ప్యాసయిన వారికిని, ఆ తిమ్మట ప్రైవేటు పరీక్షలు ప్యాసయిన వారికిని ఇవ్వబడును

హిందీ విశారద విద్యాలయం వరంగల్లు

హైదరాబాదు హిందీ ప్రచార సంఘ కార్యదర్శి శ్రీ అంజనేయ శర్మగారు ఇట్లు వ్రాయుచున్నారు

"ఈ నెల 1 తేదీ నుండి వరంగల్లులో హైద్రాబాదు సంస్థానములోని విద్యార్థుల ఉపయోగమునకు గాను దక్షిణభారత హిందుస్తానీ ప్రచారసభ-మద్రాసు-శాఖా సంస్థయగు హైద్రాబాదు హిందీ ప్రచారసంఘ పక్షమున హిందీ విశారద విద్యాలయము ప్రారంభింప బడినది 40 మంది విద్యార్థులు ఈ విద్యాలయంలో చేర్చుకొనబడిరి ఇందులో ద భా. హిం. ప్రచారసభ వారి రాష్ట్ర భాషా, విశారద పరీక్షకు శిక్షణ యొసగ బడుచున్నది వరంగల్లులో జరిగిన హిందీ సభలో మాట్లాడుచూగా బి రామకృష్ణారావుగారు హైద్రాబాద్ ప్రభుత్వము వారు కూడ ఈ పరీక్షను తప్పక అంగీకరించ గలరని నెలవిచ్చి యున్నారు"

దేశాయిపేటలో పరిషత్తుశాఖ

హైదరాబాదు, ఏప్రిల్ 19 నిజామాబాద్ జిల్లా బానువాడి తాలూకాకు చెందిన దేశాయిపేట గ్రామంలో మార్చి 25 వ తేదీనాడు ఒక బహిరంగసభ జరిగినది పలువురు సారస్వతాభిమానులు హైదరాబాదు ఆంధ్ర పరిషత్తు చేయుచున్న కృషిని వివరించిరి తరువాత ఈ క్రింది కార్యవర్గము ఎన్నుకొనబడినది

1 గోవిందరావుగారు, అధ్యక్షులు 2 బసప్ప మొక్కద్దం,, ఉపాధ్యక్షులు 3 అయ్యవారు విఠల్ రావు, కార్యదర్శి 4 యల్ కిష్టయ్య 5 జాయగుండప్ప 6 లింగమయ్య గార్లు సభ్యులు

ఈ ప్రకారముశాఖా ఎన్నికలు జయప్రదముగా ముగిసినవి.

సర్ మీర్జా ఇస్మాయిల్

మే 27 న జికార్తలో నూతన పదవీస్వీకారం

న్యూయార్కు, ఏప్రిల్ 24 ఇండోనీషియాలో ఐక్యరాజ్యాల తరపున సాంకేతిక సహాయ స్థానిక ప్రతినిధిగా నియమింపబడిన సర్ మీర్జా ఇస్మాయిల్ తమ నూతనపదవిని స్వీకరించుటకై మే 27-వ తేదీనాడు ఇక్కడ నుండి బయలుదేరి జకర్తాకు బట్లనున్నారు

ఆయన ఇట్లన్నారు "సంపన్నమైన ఆధారముల పన్నిటిని పెంపొందించుకొని, తన ప్రజలందరు ఇంకింత ఉన్నతమైన జీవిత ప్రమాణముల నందుకొనునట్లు ఇండోనీషియాను తీర్చి దిద్దుటలో ప్రత్యేక ప్రావీణ్యము గడించిన ఐక్యరాజ్య ప్రాతినిధ్యసంస్థల అనుభవము, స్వార్థరహితమైన సేవా విశేషములను ఆమూల్యమైన సాయము చేయగలవని నేను గట్టిగా నమ్ముచున్నాను ఇట్టి సమస్యలనే పరిష్కరించుటలో భారతదేశమునందు నేను గడించిన నా స్వీయానుభవమునుకూడ వారు పలువురు మిత్రులు గల దేశములో తప్పక ఉపయోగపడునని యే ఆశించుచున్నాను"

జకర్తాకు బట్లేటప్పుడు ఆయన పారిస్, జినీవా, రోము పట్టణాలనుగూడ సందర్శింపదలచుకొన్నారు అటుపిమ్మట భారతదేశము వెళ్లి పెనుగొండలో వారముతోజా లుందురు

తూయుపక్రింద ఆ దేశమందు ప్రవీణులందురు వారిలో కొందరు అప్పటికే ఇండోనీషియా చేరుకొన్నారు.

అడ్వొకేట్ జనరలుపై కాశింరజ్వీ నేరారోపణ

మాజీ మంత్రుల కేసులో నవాబుపై సవాలు

సికిందరాబాదు, ఏప్రిల్ 26 నేటి ఉదయము ట్రిమ్‌ఫెరీలో మాజీ మంత్రుల కేసును ప్రత్యేక న్యాయమూర్తి మురల విచారణకు తీసుకొనగానే, కాశింరజ్వీ ఉన్నదున్నట్టు లేచి, అడ్వొకేట్ జనరల్ రాజారాం అయ్యరుగారు కోర్టు దస్తావేజులలో పట్టపగలే అన్యాయముగా చేయుచేసు కొన్నాడని నేరారోపణచేసి కోర్టువారిని ఆశ్చర్య చకితులను చేసినాడు

దాఖలు చేయబడిన ఛార్జి షీట్లలోని వ్యత్యాసాలను గురించి తాను 1950 ఏప్రిల్ 10 వ తేదీనాడును, ఆ మరునటి రోజునను వాదించు చుండగా అడ్వొకేట్ జనరల్ గారు ప్రధాన దర్యాప్తు అధికారితో పాటు కోర్టు వదలి వెళ్లిరనియు, మీర్ లాయకాలీతో సహా ఈ కేసులో ముద్దాయిలైనట్టి పలుగురు పరారీ వ్యక్తుల పేర్లను దిగువ ఎఱ్ఱసిరాతో అడ్డగీతలు గీచి పెట్టినారనియు ఫిర్యాదు చేసుకొనిరి. పరారీ ఉద్యోగిపై పరిధియైన న్యాయస్థానములో ఫిర్యాదు చేయదలచుకొన్నాను. గాన ఈ విచారణ ప్రస్తుతమునకు వాయిదా వేయవలసినదిగా కోర్టువారికి విన్నవించుకొనెను.

ముద్దాయిలలో కొందరి పక్షాన వాదించుచున్న బొంబాయి బారిస్టరు ఎ ఎ పీర్ భాయిగారు కూడా ఇట్టి అభ్యర్థనే మరల కావించిరి

ఇది కేవలము ఉత్తుత్తి ఆరోపణేనని రాజారాముయ్యరుగారు ఈ ఆరోపణను ఖండించిరి నామీద చేసిపోని అభాండములను వేయుటకు ఇది ఇంకొక ప్రయత్నమునిరి అంతిగా ఇష్టమైనచో కోర్టువారు మహారాజాగా విచారణ చేసుకోనవచ్చునని "ఆ వాడు నా అంతట నేను మాత్రమే బయటికి వెళ్ళితిని గాని, దర్యాప్తు ఉద్యోగి నా వెంటవచ్చిన మాటమాత్రము తప్పు" అని తెలియచేసిరి

ఏమైనసేమి, ప్రత్యేక న్యాయమూర్తి ఈ కేసును మే 8 వ తేదీనాటికి వాయిదా వేసినాడు

అబ్దుల్ హమీద్ ఖాన్, నవాబ్ ఫజల్ జంగ్ మక్దూం అలీఖాన్‌ల తరపున దాఖలైన జామీను దరఖాస్తుల నన్నిటిని త్రోసివేశారు

రాష్ట్రవార్తలు

చిత్తూరు

స్థానికసంస్కృత భాషాప్రచారిణీ సభవారి సర్వసభ్య సమావేశము ఈ 22 వ రామాయణ రత్నాకర శ్రీనివాసరాఘవాచార్యులుగారి అధ్యక్షతను జరిగినది విదత్తుణ పరీక్షను మూడవ పరీక్షగా అనుమతించుచూ తీర్మానమును చేసిరి నూతన కార్యవర్గసభ్యులుగా ఎం వరదరాజం పంతులు, తి కం తిరువెంగడాచార్యులు, కే శ్రీనివాసాచార్యులు పి పి. శ్రీనివాసాచార్యులు, ఎన్ రామనాథ అయ్యర్ బి శేషాచార్యులు, నేలోటయ్యశాస్త్రి కె సంపత్కుమారాచార్యులు, నేతిసుబ్బారావు, ఎం ఎ శ్రీనివాసరాఘవాచార్యులు, ఎ సుబ్రహ్మణ్యశాస్త్రి వి శ్రీ రఘువాధ్యాచార్యులుగార్లు ఎన్నికైరి

స్థానిక బంగారీ జమీందారు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సభార్థి నేటు జడ్జి, శ్రీ డి ఆర్, వెంకటేశ అయ్యరు గారి అధ్యక్షతక్రింద జరిగినది ప్రధానోపాధ్యాయులు శ్రీ కె నారాయణయ్యగారు వార్షికనివేదికను చదివిరి విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టబడినవి. పాఠశాల విద్యార్థిమలచే నాటకము ప్రదర్శింపబడెను

స్థానిక కర్ణాట్ హైస్కూలు ఆంధ్రవిద్యార్థి వర్గనీ సమితి చతుర్థ వార్షికోత్సవం యీ నెల 20 వ తేదీన జిల్లాబోర్డు విద్యాశాఖాధికారి శ్రీ ఎ వి నాయుడుగారి యాజమాన్యమున జరిగినది ఊస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్రభాషోపన్యాసకులు శిరోమణి ఆంధ్రకర్ణాటక విద్వాన్, శ్రీవేంకట రాఘవశర్మగారు ఆంధ్రభాషాప్రాశస్త్యమును గూర్చి ఉపన్యసించిరి.

తిరుపతి

శ్రీ త్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవములు మే 10 నుండి 14 వరకు జరిపింప శ్రీపద్మరు త్యాగరాజస్వామి సభవారు తీర్మానించుకొనిరి మే 18 వ గాయక శిఖామణి అగ్రేకుడి రామానుజ అయ్యంగారు గారి పట్టాభిషేక ఉత్సవము జరిపించుటకుగాను ఒక సంఘమును ఏర్పాటు చేసుకొనిరి

స్థానిక మునిసిపలు హైస్కూలు రజతవార్షికోత్సవము ఈ 20 వ ఎం గోపాలాచారియర్ అధ్యక్షతను జరిగినది ఎ హనుమచ్ఛాస్త్రిగారు ఉపన్యసించిరి.

లలిత కళాసమితి వార్షికోత్సవము, బళ్లారి రాఘవాచారిగారి వర్ధంత్యుత్సవములు అడిషనల్ జిల్లా మునసబు కె ఎం కృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగినవి రాఘవాచారిగారి నటనా కౌశలమునుగూర్చి పాఠకశేఖరి సుబ్రహ్మణ్యకవిగారు ఉపన్యసించిరి కె వరసింహమూర్తిగారు సాంవత్సరిక నివేదికను సమర్పించిరి డి వాసుదేవంగారి వందనములతో సభ ముగిసినది సమితివారు 'పేద పిల్ల' అను నాటకమును ప్రదర్శించిరి

కర్నూలు

ఈజిల్లా కాంగ్రెసు ప్రాథమిక పంచాయితీదార్ల సమావేశం యీ నెల 20 తేదీ జిల్లా బోర్డు సభ్యుడు శ్రీ కె, యి మూదన్న అధ్యక్షతక్రింద జరిగెను.

ఈ 27 వ రంగా ప్రకాశంగారల ప్రజాపార్టీ సమావేశం అవతరం కాంగ్రెసు నుండి తిరిగిపోయి జిల్లాలో రైతుకూలీ ప్రజారాజ్య స్థాపనచేయుటకు ప్రజా పార్టీని నెలకొల్పుటకు అంతా సిద్ధంగా ఉండవలెనని అధ్యక్షులు హెచ్చరించిరి.

జగదీశ చంద్రబోస్ సతి కాలధర్మం

కలకత్తా, ఏప్రిల్ 26 కీర్తిశేషులైన ప్రపంచ విఖ్యాత శాస్త్రవేత్త సర్ జగదీశ చంద్రబోస్ గారి సతి శ్రీమతి అబలాబోస్ నేటి ఉదయం ఇక్కడ స్వగృహంలో పరమపదించింది.

పుదుచ్చేరిలో అరవింద స్మారకసభ

డా॥ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అధ్యక్షోపన్యాసం

పుదుచ్చేరి, ఏప్రిల్ 24 ఇక్కడ ఒక అంతర్జాతీయ విశ్వవిద్యాలయ కేంద్రమును నెలకొల్పుటకు కావలసిన తతంగము సంచర్చించుటకై డా శ్యామప్రసాద్ ముఖర్జీ గారి అధ్యక్షతను ఈసాయంత్రము ఒక అభా సదస్సు జరిగినది దేశము నలుమూలల నుండి చాలామంది ప్రముఖులువచ్చి ఇందు పాల్గొనిరి

మాతృశ్రీగారు సదస్సును ప్రారంభించిరి ఈవిశ్వ విద్యాలయ ఉద్దేశ్యములను అరవింద శిష్యులు పోలీ ఆర్చెవ్‌గారు సభవారికి తెలియజేసిరి 1500 మంది విద్యార్థులకు ఇందులో విద్యా సౌకర్యములు కల్పించబడునని, సకలకళలు, సకల శాస్త్రములు సాంగోపాంగముగా నేర్పబడునని చెప్పిరి ఆ నేర్పుటలోనే శ్రీఅరవిందయోగి జీవితాదర్శములను ఆయన పారమార్థిక తత్వములను విశ్వమంతటవ్యాపింపజేయు పథనముగూడ అనుసరింపబడునని

మాతృశ్రీగారే తమేంద్రమునకు పెత్తనము వహించి, ఆదర్శవంతముగా దీనిని నడిపింతురు అవతికాలములోనే ఇదితప్పక ప్రపంచ కేంద్రమై విరాజిల్లగలదనిఆశింపబడుచున్నది

మద్రాసు గవర్నరు, శ్రీకె యం మున్షీ, అలహాబాదు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టరు భట్టాచార్య కె సి వరదాచారి, గా యం భక్తవత్సలం, డా॥ అమరనాథరాయ, జమ్నాదాస్ మెహతా, కాకాకాలేల్కర్ మొదలైన పలుపురు పెద్దలనుండి శుభసందేశములు వచ్చినవి.

తమ అధ్యక్షోపన్యాసములో ముఖర్జీ గారిట్లు చెప్పిరి "అరవిందయోగి జీవితసందేశము యొక్కయు, ఆయన బోధనల యొక్కయు అసలు విశేషములను సమగ్రముగా గ్రహించుటసామాన్య వ్యక్తికి సర్వథా సాధ్యము కాని విషయము ఆత్మవిద్యలో ఆయన చేరాంతము అడొక ఉన్నత స్థాయిసందు కొన్నది ఆస్థాయిసందుకొను భాగ్యము ఏ కొలదిమందికో మాత్రమే అబ్బును. అది అబ్బుటకు దేవుడు మనకును, మనస్సుకును గొప్ప శక్తి అవసరము" అని అరవిందయోగి ఆధ్యాత్మిక తత్వములను గురించి సవిస్తరముగా ప్రసంగించి, భారతదేశమునకు రాజకీయ దాస్యమును విడుపించుటకై బయలుదేరిన అరవిందఘోష్ ఆత్మస్వాతంత్ర్య సమరము లోనికి ఎట్లు దిగి చరితార్థులైనది వివరించిరి.

చివరకు ఇట్లనిరి సమస్తమైన ఆధ్యాత్మికపునరుజ్జీవనమునకు ప్రపంచము పడుచున్న ఆవేదనకు యీ కేంద్రము చిహ్నమై వెలయగలదని నేను గట్టిగా విశ్వసించుచున్నాను స్పర్థలు, అసూయలు, విద్వేషములు, అనుమానములు, ఆరాటములు మెండుకొని యున్న మందుటెడారులలో పచ్చపచ్చని పచ్చిక భూమిగా తప్పక ఇది వెలయగలదు.

ఈ కేంద్రమునకు అన్ని విధముల సాయమును చేయవలెనని పలిసి కాంతసుత్తగారు విన్నవించిరి

ఈసదస్సు రేపుకూడ జరుగును

అరవింద స్మారక మహాసభ తీర్మానం

పుదుచ్చేరి, ఏప్రిలు 25 శ్రీ అరవిందుల స్మారక చిహ్నముగా 'మాతృశ్రీ' ఆమోదించిన పద్ధతుల ననుసరించియు, ఆమె కంట్రోలుక్రిందను, మార్గదర్శకత్వమునను పుదుచ్చేరిలో ఒక అంతర్జాతీయ విశ్వవిద్యాలయమును స్థాపించవలెనని నేడు యిచ్చట తిరిగి సమావేశమైన అరవింద స్మారకమహాసభవారు తీర్మానించిరి శ్రీ అరవిందుల బోధల వ్యాపనమునకై కలకత్తా బరోడాలలో సంస్థలను నెలకొల్పు ప్రయత్నములకు సభవారు హర్షము వెలిబుచ్చిరి భారతదేశములోను, విదేశములలోను గూడ యిట్టి సంస్థలు నెలకొల్పబడునని సభవారు ఆశించిరి విశ్వవిద్యాలయ స్థాపనకు 'మాతృశ్రీ' యిదివరకే స్థాపించిన నిధికి ప్రజలు ఉదారముగా సహాయము చేయవలెనని సభవారు కోరిరి.

ఢిల్లీలో తెలుగు సినిమాల ప్రదర్శనోత్సవములు

న్యూఢిల్లీ, ఏప్రిలు 26 ఇచ్చట పీడియం సినిమాలో జరిగిన తెలుగుసినిమా ప్రదర్శనోత్సవములలో చిట్టచివరది ఫిల్మ్ 'స్వర్గసీమ' నిన్న ప్రదర్శించబడినది ఈప్రదర్శనమునకు హాజరైన అత్యధిక సంఖ్యాకులు సంతోషించి మద్రాసు ప్రభుత్వ ఆర్థిక మంత్రి కె బాడి గోపాలరెడ్డిగారు యీ ప్రదర్శనముల నేర్పాటుచేసిన జి దుర్గాబాయి, (ఎం పి) ప్రభృతులను కొనియాడిరి ఇచ్చటి తెలుగు పిల్లలవిద్యాభ్యాసమునకుగాను ఏర్పాటైన ఆంధ్రవిద్యాసంఘ మనతి కాలములోనే ఒక హైస్కూలుగాను, కళాశాలగాను మారగలదని ఆశించిరి ఇట్టి ప్రయోజనములకు కేంద్రప్రభుత్వము కానీ మద్రాసు ప్రభుత్వముకానీ తప్పక డబ్బు గ్రాంటు లీయగలవనిరి అఖిలభారత మహిళామండలి కార్యదర్శిని పి కౌసేశ్వరమ్మగారు ప్రసంగించుచూ, మద్రాసులో 'ఆంధ్రమహిళా సభ'మను నెలయించ చేసినట్లే ఇచ్చటను దుర్గాబాయిగారు చక్కని విద్యాసంస్థను స్థాపించగలరనిరి ఆంధ్రవిద్యాసంఘ అధ్యక్షుడు పి. ఎస్ మూర్తి (సుప్రీంకోర్టు రిజిస్ట్రారు) గారు సభికులకు ధన్యవాదములర్పించిరి

మదనపల్లిలో బియ్యంకరువు

మదరాసు, ఏప్రిల్ 25: శ్రీ ఎస్ రాధాకృష్ణయ్య, ఇస్సాపెంకట్రామయ్యా, ఆర్ వెంకటరెడ్డి ఎం ఎల్ ఎ గార్లు నిన్న ఆహార శాఖ కార్యదర్శికి చిత్తూరు జిల్లాలో మదనపల్లి మున్సను లేమనులేని ప్రాంతాల కార్మికులకు వ్యవసాయంలేనివారికి బియ్యం కరువు వల్ల కలుగుచున్న బాధలనుగూర్చి విన్నవించిరి కార్మికులకు, వ్యవసాయ కూలీలకు వ్యాపారస్థులకు పరిమితి రాబడిగలవారికి అత్యవసర సర్వీసు ఉద్యోగులకు కిచ్చునట్లు లేమను యిచ్చుట అవసరమని సూచించిరి జిల్లా కలక్టరుగారితో యీవిషయములు చర్చించమని కార్యదర్శి సూచించినట్లు తెలియుచున్నది.

మీ ఆరోగ్యానికి, మీ బిడ్డల ఆరోగ్యానికి

రెండువందల సంవత్సరాలకు పైగా అలెన్‌బరీస్‌వారు ఆరోగ్యాభివృద్ధికి తోడ్పడే వస్తువులను ఉత్పత్తి చేస్తున్నారు. వారి విశ్వాసనీయతపట్టి "అలెన్‌బరీస్" అను ముద్రపడ్డమైన పేరుగల ప్రతిపరకూ కాలా మన్నికైనదని మీరు విశ్వసించవచ్చును.

అలెన్‌బరీస్‌వారు ఉత్పత్తిచేసిన కొన్ని సరకులు ఇవి: ఫుడ్స్, రస్క్స్, టీజ్ వాల్వులు, హారిలిక్స్, కాస్టర్ ఆయిల్, గ్లిసరిన్ & క్లోరోఫార్మ్ పాస్టిల్స్, వైనిన్ అమూనా, పెనిసిల్లిన్ లాజెంజెస్, పెనిసిల్లిన్ ఆయింట్‌మెంట్ 'అలెన్‌బరీస్'వే ఎల్లప్పుడూ కోరండి.

అలెన్ & హాన్‌బరీస్ లి.
(ఇండియాలో స్థాపితం)
క్లయివ్ బిల్డింగ్స్, కలకత్తా, మరియు
కమ్మిసారియట్ బిల్డింగ్స్, హార్నిబీ రోడ్డు, బొంబాయి

Ford

మీ భూములను
ఫోర్డ్‌సన్
తో దున్నండి
అది లాభకరం

సింప్సన్ అండ్ కో., లిమిటెడ్.,
పోర్డ్ వర్క్ మేజర్ ట్రాక్టరు డీలర్లు
202 203, హాంట్ రోడ్డు, మద్రాసు 2

బ్రాంచీలు: బెంగుళూరు, ఉదకమండలం, తిరువివాపల్లి, హైదరాబాదు (దక్కన్)

పూర్తి వివరాలు దగువచోట్లనుండిగూడ తెలుసుకోవచ్చును.

శే ఎస్ ఎం శాస్త్రి, పంతపేట ఒంగోలు | గుంటూరుజిల్లా వివావస్థంతు

క్రిక్కిరిసిన తిఒ వారను
జనతా టాకీస్‌లో (పల్లవరం)
సంసారం
ప్రజలు కోరినందున
రోజూ 8 ఆటలు మ 2, సా 6, రా 10 గం

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గంజాఉత్పత్తి, రాజమండ్రి

బ్రూక్‌లాక్స్
విరేచనకారి-కమ్మని ఛాక్‌లెట్
శ్రేష్ఠమైనవి వాడడము మీ ఆరోగ్యానికి అత్యవసరము ఎర్రడబ్బా బ్రూక్‌లాక్సే కావాలనండి!
2 8, 24, బిళ్లలుగల యింపైన సైజుల్లో దొరకును పెద్దసైజు డబ్బా కొనడమే చాలా కిట్టుబడి



మలబద్ధాన్ని ఒక్కరాత్రిలో మాయంచేస్తుంది.
ఏజంట్లు — ది ఓరియంటల్ మర్కెంటైల్ ఏజన్సీ 88 A ఆర్మీనియన్ స్ట్రీట్ మద్రాస్
WL 12 TELUGU

ఆంధ్రపత్రిక
సచిత్ర వారపత్రిక 25-4-1951

పెద్ద పదవి - కథ	—శ్రీ ద్విభాషీయుల సోమనాథ శాస్త్రి
కరివేపాకు మొక్క - కథ	—శ్రీ ఓగేటి శివరామకృష్ణ
ఉద్యోగం పురుషలక్షణం - కథ	—శ్రీమతి శిరగూరి రత్నమ్మ
మా యిల్లు మ్యూజియం - కథ	—శ్రీ అనుముల వేంకటశేషకవి

వ్యాసాలూ, బొమ్మరిల్లు, సినిమా, గేయం వగైరా

పై వారంనుండి బొమ్మరిల్లు, కొత్త సీరియల్ "రాజా-పేదా-మార్క్వేజ్" కథలు.